కర్నూలు | నంద్యాల
వార్త
19 జనవరి , 2025 ఆదివారం పేజీలు 4

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి.. ఎన్టీఆర్




**కర్నూలు హాస్పిటల్, జనవరి 18, ప్రభాతవార్త:** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం వ్యస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురష్కరించుకొని శనివారం టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఇ ప్రభాకర్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డి విష్ణువర్ధన్‌రెడ్డి, అకేపోగు ప్రభాకర్ పార్టీలోని వివిధ స్థాయిల్లో వున్న కమిటీ నాయకులు, పాల్గొన్నారు. ఈసందర ్భంగా కార్యాలయ అవరణలో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ తెలుగుచలన చిత్ర రంగంలో మకుటం లేని కథనాయకునిగా పేరుగాంచిన ఎన్టీఆర్ తనను ఎంతగానో అదరించిన తెలుగు ప్రజలకు ఏదైనా చేయాలన్న సంకల్పంతో రాజకీయ రంగ ప్రవేశం చేసి తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో బడుగు బలహీనవర్గాల వారికి రిజర్వేషన్లు అమలుచేసి వారి రాజకీయ ఎదుగుదలకు కృషిచేయడమే కాక ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేశారని కొనియాడారు. వారు స్థాపించిన పార్టీలో ఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రతికార్యకర్త ఎన్టీఆర్ ఆశయసాధనకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వర్‌రావు యాదవ్, కె నాగేంద్ర, రవి కుమార్, సోమిశెట్టి నవీన్, కెవి సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు అబ్బాస్, పరమేష్, రామాంజనేయులు, పద్మలతారెడ్డి, పార్టీ నాయకలు ఆశోక్, కెఇ జగదీష్, దాశెట్ట్ శ్రీను, చంద్రశేఖర్, రాంబాబు, నంది మధు, డి జేమ్స్, పేరపోగు రాజు,సత్రం రామకృష్ణుడు, హనుమంతరావు చౌదరి, యల్లప్ప, తిరుపాలు, చంద్రకాంత్, రామకృష్ణ, షేక్షావలి, లక్ష్మీరెడ్డి, పోలిరెడ్డి, మోహన్‌రావు, కార్యకర్త్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను.. పరిశుభ్రంగా ఉంచుకోండి

**: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్**





**నంద్యాల, జనవరి 18,ప్రభాతవార్త ప్రతినిధి :** మన ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణమంతా కలియతిరిగి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు ,బస్ స్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఈ నెల నుండి 12 నెలల పాటు నెలకు ఒక థీమ్ తో స్వచ్ఛత కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

• వివరాలు 2లో

# పరిశుభ్రత మనందరి.. బాధ్యత..!

- స్వచ్ఛాంధ్ర దివాస్‌కు హాజరైన ఎమ్మెల్యే,కలెక్టర్
- సభకు వైకాపా ప్రజాప్రతినిధులు రావడంతో

**వాగ్వివాదానికి దిగిన టీడీపీ శ్రేణులు**







**గూడూరు,జనవరి 18, ప్రభాతవార్త :** పరిశుభ్రత మనందరి బాధ్యత అని కోడు మూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. పల్లె ప్రాంతా లన్ని పరిశుభ్రత సాధించా లంటే అందరూ భాగస్వాములు కావాలని, అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని పిలుపునిచ్చారు. అందరి కలిసి కట్టుగా స్వచ్ఛాంద్రకు నడుం బిగిస్తే విజయవంతం అవుతోందని సూచించారు. శనివారం గూడూరు పట్టణంలో స్వచ్ఛాంద్ర దివాస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్ భాష హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్,అధికారుల బృందం అంతా పట్టణంలో లోపించిన అపరిశుభ్రతను తొలగించేందుకు చీపురు పట్టి వూడ్చారు. అనంతరం జరిగిన సభకు ప్రొటోకాల్ ప్రకారం గూడూరు నగర పంచాయతీ వైకాపా చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ అస్లాం,లక్ష్మన్నలు హాజరుకావడంపై స్థానిక గూడూరు టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వ కార్యక్రమానికి వైకాపా నాయకులు ఎందుకు వచ్చారని అధికారులతో వాదనలకు దిగారు. ప్రభుత్వ కార్యక్రమం కాబట్టే తాము వచ్చామని, ఈ కార్యక్రమానికి నగర పంచాయతీ అధికారులు ప్రొటోకాల్ పాటించారన్న విషయాన్ని గమనించాలని, ప్రొటో కాల్ లేదంటే చెప్పండి ఇక్కడి నుంచి వెళ్లిపోతామని అధికారులతో వైకాపా ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ఇరుపార్టీల మధ్య తలెత్తిన వాగ్వివాదంపై ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కలుగజేసుకొని వారితో సమన్వయం పాటించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు నగర పంచాయతీ పాలక వర్గంకు ప్రొటోకాల్స్ పాటించాల్సి ఉంటుందని, ఆ ప్రకారంగానే కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఎమ్మెల్యే జోక్యంతో ఇరుపార్టీల వారిని సముదాయించారు. అనంతరం జరిగిన సభల్లో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష మాట్లాడారు. జిల్లాలో 484 గ్రామ పంచాయతీలల్లో స్వచ్ఛాంద్ర దివాస్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాడానికి ప్రతి ఒక్కరికి బ్యాదతలు ఉన్నాయనే విషయాన్ని గమనించాలన్నారు. పరిశుభ్రతపై వ్యక్త గత బాద్యతగా తీసుకోవాలని అప్పుడే పరిశుభ్రత సాద్యమవుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్క చిన్నపాటి కార్యక్రమాలకు అధికారులను బాద్యతను చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల మూడవ వారం శనివారం జరిగే ఈ కార్యక్రమాలను ఇక నుంచి ప్రతి రోజు అధికారులంతా పరిశు భ్రతపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సందీప్ కుమార్,గూడూరు తాహశీల్దార్ రామాంజి నేయులు, ఎంపిడవో నాగ ప్రసాద్,స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వచ్ఛాంద్ర దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అందిరితో ప్రతిజ్ఞ చేయించారు.

## స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘననివాళి

**- రక్తదానం చేసిన మంత్రి బీసీ**



**బనగానపల్లెరూరల్, జనవరి18, ప్రభాతవార్త:** రక్తదానం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని కావునా ప్రతిఒక్కరు తమ వంతుగా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలవాలని రాష్ట్ర రోడు ్ల, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం రక్తదాన శిబిరాన్ని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగానే తేదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజలందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తూ మంత్రి తానే స్వయంగా కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. మంత్రి స్ఫూర్తితో ఈ బ్లడ్ డొనేషన్ శిబిరంలో అనేక మంది పాల్గొని రక్తదానం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వరరెడ్డి, బండారు ప్రకాష్, టిప్‌టాప్ కలాం, వంకదార ప్రసాద్, ఎస్టీసెల్ కృష్ణనాయక్, యనకండ్ల ఖాదర్, కాసుల జంగంశెట్టి, కొండు భూషన్నలతోపాటు నియోజకవర్గంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, బీసీ కుటుంబ అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలుగోడి సత్తా చాటిన మహానేత ఎన్‌టిఆర్

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**
**: ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం**



**నందికొట్కూరుటౌన్, జనవరి 18, ప్రభాతవార్త :** రాజకీయ అరంగేట్రం చేసిన అనతి కాలంలోనే తెలుగోడి సత్తా ఏమిటో దేశవ్యాప్తంగా చాటిన మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు అని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శనివారం ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యల అదేశాలతో తెదేపా నేతలు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ సినీ రంగంలో ఒక వెలుగు వెలుగుతూ తెలుగోడి అత్మగౌరవం కోసం రాజకీయాల్లోకి వచ్చిన ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారన్నారు. అప్పటి వరకు అధికారంలో ఉన్న పార్టీలు పేదవాడిని గుర్తించలేదని, అయితే అధికారంలోకి వచ్చిన ఎన్‌టిఆర్ మొట్టమొదటి సారి పేదవాడి కడుపు నింపేందుకు తీసుకున్న నిర్ణయాలు సంచలనం సృష్టించాయన్నారు. అతి తక్కువ ధరకే రేషన్ దుకాణాల ద్వారా పేదలకు నిత్యావసర సరుకులు పంచి పేదల కళ్లల్లో అనందం చూశారన్నారు. నాటి నుంచి నేటి వరకు ఎన్‌టిఆర్ అశయ సాధన కోసం నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తూ పేదలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారన్నారు. అనంతరం రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్‌లు జాకీర్ బాష, భాస్కరరెడ్డి, కో-అప్షన్ మెంబర్ శ్రీనివాసరెడ్డి, రజనీకుమార్ రెడ్డి, మిడుతూరు మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, గిరీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు విజ్జి మాదిగ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రపరిదిలో పారిశుధ్యం



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి18, ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రపరిదిలో శనివారంనాడు ప్రత్యేక పారిశుధ్యం కార్యక్రం నిర్వహించడం జరిగింది.మన ఊరు-మన గుడి-మన బాధ్యత స్వచ్ఛందసేవసంస్థ నంద్యాల జిల్లా విభాగం వారు 180 మందికి పైగా పలుచోట్ల స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గోనా న్రు.పలు చోట్ల జరిగిన స ్వచ్ఛతా కార్యక్రమంలో కార్యనిర్వహాణాదికారి ఎం.శ్రీనివాసరావు పాల్గోనా న్రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ శ్రీశైలం లక్ష సాదనలో బాగంగా క్షేత్రపరిదిలో విస్తృతంగా పారిశుధ్య పనులు చేపట్టడం జరిగిందనా న్రు.స్వచ్ఛందసేవకులందరు పాల్గోనడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు.ప్రతి గురువారం కూడా క్షేత్రపరిదిలో ఈ విస్తృత పారిశుధ్య కార్యక్రమం జరిపించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ ఎం.నరసింహారెడ్డి,ఏఈఓ మల్లికార్జునరెడ్డి,పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలకు విద్యను దూరం చేస్తున్న.. నేషనల్ హైవే..!

**: హైవే పనులను అడ్డుకున్న 4గ్రామాల ప్రజలు**
**: మా గ్రామాలకు రహదారిని మూసివేస్తే నేషనల్ హైవే పనులను ముందుకు సాగనివ్వం**





**ఆత్మకూరు,జనవరి18, ప్రభాతవార్త:** ఎన్నో దశాబ్దాల నుంచి గ్రామీణ ప్రాంతాలలో నివాసం ఉంటూ పట్టణానికి గ్రామాలే పట్టుకొమ్మలుగా ఉంటూ గ్రామీణ ప్రాంత ప్రజలు విద్య, వైద్యం ఇతర మౌళిక సదుపాయాల కోసం తరుచుగా పట్టణానికి రావాల్సి ఉంటుంది. పూర్వం నుంచి రహదారులను ఏర్పార్చుకున్న గ్రామ ప్రజలకు నేషనల్ హైవే రాకతో చివరకు విద్యనే దూరం చేసుకునే రోజులు వస్తున్నాయని 4 గ్రామాలకు చెందిన ప్రజలు ఒక్కసారిగా నేషనల్ హైవే పనులను అడ్డుకున్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని సిద్దపల్లి - ఆత్మకూరు ప్రధాన రహదారి మూసి వేసే విదంగా జాతీయ రహదారి పనులను కొనసాగిస్తున్న విషయాని తెలుసుకున్న ముష్టపల్లి, సిద్దపల్లి, పెద్దఅనంతపురం, డైరికొట్టాల గ్రామాల ప్రజలు నేషనల్ హైవే పనుల దగ్గర కాంట్రాక్టర్‌తో శనివారం వివాదస్పదంగా వాతవరణం నెలకొంది. మా రహదారిని పునరుద్దరణ కొనసాగించాలని గ్రామీణ ప్రాంత ప్రజలు డిమాండ్ చేశారు. అండర్ హైవే నేషనల్ పనులు కొనసాగించడంతో పాత రహదారి మూసిపోతే గ్రామాల ప్రజలు ఏదైన అత్యావసర పరిస్థితులో చుట్టు తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు. ఏదావిదంగా పాతరస్తానే కొనసాగించే విదంగా నంద్యాల జిల్లా కలెక్టర్‌కు, నేషనల్ హైవే పిడికి, స్థానిక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి పిర్యాదులు ఇచ్చేందుకు గ్రామీణ ప్రాంత ప్రజలు సిద్దమవుతున్నట్లు సమాచారం. ఏదిఏమైనప్పటికి నేషనల్ హైవే రాకతో గ్రామాలకు రహదారులు లేకపోతే నల్లమల అడవి ప్రాంతం అతి సమీపంలో గ్రామాలకు ఉండడంతో ఏ క్షణమైన ప్రాణపాయ పరిస్థితి జరిగితే ప్రాణాలు పోవడమే తప్పా చేసేదంటూ ఏమిలేదు. ఇప్పటికైన 4 గ్రామాల ప్రజలు సమస్యను పరిష్కారం చేసే విదంగా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులు, సిద్దపల్లి - ఆత్మకూరు ప్రదాన రహదారిని ఎదవిదిగా కొనసాగించే విదంగా చొరవ తీసుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజలు మీడియా ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేశారు.

# మన ఇంటి తో పాటు పరిసరాలను.. పరిశుభ్రంగా ఉంచుకుందాం..!

**: ప్లాస్టిక్ వాడకం నిర్మూలిద్దాం**
**: వీధులు డ్రైనేజీలు శుభ్రంగా ఉంచి పిల్లల ఆరోగ్యానికి శ్రమిద్దాం**
**: మన ఇంటి తోపాటు చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా.. ఉంచుకుందాం.**









**కోవెలకుంట్ల, జనవరి 18,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు అందుకొని రాష్ట్రమంతట ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా శనివారం నంద్యాల జిల్లా కోవెలకుంట్ల పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయంలో చెత్తను ఎత్తివేసే కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు మోలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. శనివారం ఉదయం 10 గంటలకు మంత్రి కోవెలకుంట్లలోని పాండురంగ స్వామి దేవాలయము ఆవరణం చేరుకున్నారు. దీంతో స్థానిక నాయకులు కాట్రే రెడ్డి మల్లికార్జున రెడ్డి బివి ప్రసాద్ రెడ్డి టౌన్ అధ్యక్షులు పెనుగొండ రాజశేఖర్ మధ్యల మురళి కర్రి మధ్యల లక్ష్మీ నాగేంద్ర వాసగిరి నాగేంద్ర వెంగలటూరు ధనుంజయ్ యాదవ్ వల్లంపాడు సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి గడ్డం నాగేశ్వర్రెడ్డి గడ్డం అమర్నాథరెడ్డి కొలుగొట్ల నాగార్జున రెడ్డి బుచ్చన్న అమ్మిరెడ్డి నగరు గోపాల్ చౌదరి గువ్వల సుబ్బారెడ్డి బుచ్చన్న చిన్న వెంకటసుబ్బారెడ్డి లింగాల నాయుడు పేరా శ్రీధర్ రెడ్డి ఎం గోవింద్ జడ్డు వెంకటరమణారెడ్డి ఇతర అధికారులు పొదుపు మహిళలు టౌన్ బ్యాంకు సిబ్బంది అంగన్వాడీ టీచర్లు తదితరులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఉన్న చెత్తను మంత్రి స్వయాన పార చేత పట్టి మురికి చెత్తను ఎత్తి బుట్టలో వేశారు. అటు తరువాత కార్యకర్తలు అధికారులు మహిళలు వెంటరాగా అక్కడి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటుచేసిన మానవహారంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన ఇంటిని ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామో మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ పరిధిలోని వీధుల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ పారివేయడం మంచిది కాదు అన్నారు. మీ ఇళ్లలో ఉన్న డస్ట్ బిన్ లో భద్రంగా ఉంచి ఉదయాన్నే మన ఇళ్ళ ముంగిటకు వచ్చే ట్రాక్టర్లో గాని నాలుగు చక్రాల బండిలో కానీ వేసి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం అంటూ పిలుపునిచ్చారు. డ్రైనేజీలో చెత్తను ప్లాస్టిక్ వస్తువులను వేయడం అది అడ్డుపడి అక్కడే నిల్వ ఉండి దుర్వాసన రావడంతో మనకు మన పిల్లలకు అనారోగ్యానికి గురి కావలసి వస్తుందని చెప్పారు. ప్లాస్టిక్ చాలా ప్రమాదకరమని చెప్పారు దీనిని నివారించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం బివి సుబ్బారెడ్డి పార్కులో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పంచాయతీ సమావేశ భవనంలో సమీక్ష నిర్వహించారు.



## స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో పూర్తిస్థాయిలో వైద్యసేవలు.. అమలయ్యేవిధంగా చూడాలి

**కర్నూలు హాస్పిటల్, జనవరి 18, ప్రభాతవార్త:** స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో పలు విభాగాలను పరిశీలిస్తు స్టేట్ క్యాన్సర్ ఇని ్స్టట్యూట్‌లో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అమలయ్యేవిధంగా చూడాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు సూచించారు. ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, చీఫ్ సెక్రెటరీ కృష్ణబాబు రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ఏపీ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అడిషనల్) డిఎంఈ డా.వెంకటేశ్వర్‌రావు హెచ్‌ఓడిలతోల సమావేశం నిర్వహించారు. అత్యవసర విభాగానికి సిఎంఓలతో పాటు మిగతా సిబ్బందిని కేటాయించాలన్నారు. ఆసుపత్రి వైద్యులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పని వేళల్లో ఖచ్చితంగా ఆసుపత్రుల్లో ఉండాలన్నారు. స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రి సత్వర ప్రారంభానికి అన్ని విభాగాధిపతులతో సమావేశమయి ఫిబ్రవరి మొదటి వారంలో అన్ని హంగులతో ప్రారంభించడానికి క్యాన్సర్ నివారణ మరియు దిశా నిర్దేశం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైద్యకళాశాల ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ, ఆర్‌ఈహెచ్ సూపరింటెండెంట్ డా.పృద్వి వెంకటేష్, డిప్యూటి సూపరింటెండెంట్ సీతారామయ్య, డాక్టర్ శ్రీరాములు, సిఎస్‌ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డా.హేమనళిని, పి సింధు, సుబ్రమణ్యం, హాస్పిటల్ అడి మ్నిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్ పలు విభాగపు వైద్యులు డా.రామ్ శివ నాయక్, డా.ఇక్బాల్ ఉసేన్, డా.శ్రీనివాసులు, డా.మాధవి శ్యామల, డా.లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు



# ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను..
## పరిశుభ్రంగా ఉంచుకోండి

(మొదటి పేజీ తరువాయి ):
జనవరి మాసానికి సంబంధించి న్యూ ఇయర్ క్లీన్ స్టార్ థీమ్ తో కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జిల్లావ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందిం చుకోవచ్చన్నారు. పట్టణాలలో ఉన్న పెద్ద పెద్ద గార్బేజ్ పాయింట్లను తొలగించి వాటి స్థానంలో మొక్కల్ని నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. హెల్తీ స్టేట్ హ్యాపీ స్టేట్ లో భాగంగా ప్రజలు ఎప్పుడు ఆరోగ్యంగా, ఆనందంగా, సంతోషంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఇంటి నుండి సేకరించిన చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా విభజించి తడి చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేసి సంపద సృష్టించే కార్యక్రమం చేపడతామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వం సంకల్పించిన లక్ష్యానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. బస్టాండ్ ప్రాంగమంతా కలియ తిరుగుతూ ప్లాట్ఫామ్స్, దుకాణాలు, హోటళ్లు, చిరు షాపులన్నిటిని పరిశీలించి చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. దుకాణదారులతో మాట్లాడుతూ వేస్ట్ మెటీరియల్ ను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా చెత్తకుండీల్లో వేసేందుకు పెద్దపెద్ద చెత్తకుండీలను ఏర్పాటు చేసి సైన్ బోర్డులు ప్రదర్శించాలన్నారు. కలెక్టర్ వెంట స్వచ్ఛత కార్యక్రమంలో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రజియా సుల్తానా, డిపో మేనేజర్ గంగాధర్, వార్డ్ కౌన్సిలర్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నంద్యాల మున్సిపల్ కార్యాలయము నుండి మున్సిపల్ టౌన్ హాల్ వరకు నిర్వహించిన స్వచ్ఛత భారీ ర్యాలీని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో పాటు ఎమ్మెల్సీ ఇసాక్ బాషా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో కలెక్టరేట్ ముఖ ద్వారం నుండి పిజిఆర్ఎస్ సెంటినరీ హాలు, కలెక్టర్ కార్యాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసే కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యాలయం సిబ్బంది అందరి చేత స్వచ్ఛంద ప్రతిజ్ఞ ను కలెక్టర్ చేయించారు

## బాలికల విద్యతోనే సాంఘిక దురాచారాలు దూరం
### -రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు రుఖియాబేగం

**గోనెగండ్ల జనవరి 18 ప్రభాతవార్త :** బాలికల విద్యతోనే సమాజంలో దురాచారాలు,బాల్యవివాహాలు దూరమవుతాయని రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు రుఖియాబేగం,డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్ట్ అధికారి శారద,సీఐ గంగాధర్ అన్నారు.శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశ భవనం నందు అంగన్‌వాడీ,వెలుగు,ఎఎన్ఎం,వెల్ఫేర్ అసిస్టెంట్ సిబ్బందితో కిషోర్ బాలికల వికాస శిక్షణ కార్యక్రమం ఎర్పాటు చేశారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు కిశోర్ అవస్థలో ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.గ్రామీణా ప్రాంతాలలో 12 ఏళ్లకే బాలికలకు వివాహం చేస్తున్నారని అలాంటి వివాహాలు జరగకుండా ప్రజలలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అలాగే గ్రామీణా ప్రాంతాలలో బతుకు తెరువుకోసం వలసలు వెళ్లే కుటుంబాలు తమ వెంటనే తమ కుతుళ్లను తీసుకుపోవడం వల్ల విద్యపై ఆసక్తి తగ్గి పోతుందని అందుకు గాను ప్రభుత్వం కేజీబీవీ,రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసిందని వాటిపై కూలీలకు అవగాహన కల్పించి వలసలు వెళ్లే కుటుంబాల వారు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పిల్లలు సోషల్ మీడియా,సెల్‌ఫోన్ వడకం వల్ల పిల్లలు చెడిపోతున్నారని కావున తల్లిదండ్రులు వాటికి తమ పిల్లలను దూరంగా ఉంచేవిధంగా చూడాలన్నారు.అనంతరం జిల్లా లీగల్ కమ్ ప్రొహిబిషన్ అధికారి శ్రీలక్ష్మి పోక్సో చట్టం గురించి వివరించారు.కిశోర్ బాలికల సంరక్షణకు కట్టు బడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మణిమంజరి,ఏపీఎం హేమలత,గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి,మహిళ పోలీసులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టిఆర్

**తుగ్గలి,జనవరి 18,ప్రభాతవార్త:** తెలుగు ప్రజల ఆశాజ్యోతి..తెలుగు ప్రజల గుండెచప్పుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ,తెదేపా వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,స్థానిక టిడిపి నాయకులు బాలన్న,బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ,విద్యాకమిటీ చైర్మన్ రవి,యువ నాయకుడు మిద్దె వెంకటేష్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఎన్టిఆర్ 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి,ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీలు,బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారిన్ని తెచ్చిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అని చాటుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశానికి పరిచయం చేసిన మహా గొప్ప నాయకుడని కొనియాడారు. అంతేకాకుండ రూ.2లకే కిలో బియ్యం,పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం,వృద్ధాప్య పించన్లుతో పాటు సినీ రంగానికి రాజకీయ రంగానికి వన్నె తెచ్చిన ప్రజా నాయకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపిపి చంద్రన్న,లక్ష్మణస్వామి, ఓబులేసు, మీసాల శేఖర్,సురేష్,కావలి అంజి,జైచంద్ర,రాంపురం మల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర...స్వచ్ఛ దివాస్‌పై ర్యాలీ

ఫోటో 18, ఎన్‌డిఎల్ 06ః పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**వెలుగోడు, జనవరి 18, ప్రభాతవార్తః** వెలుగోడు మండల పరిషత్ కార్యాలయం నుండి శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పురుస్కరించుకొని అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీడిఓ మధుసూదన్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడిఓ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రం చేశారు. ఈకార్యక్రమలో గ్రామ సర్పంచ్ వెల్పుల జయపాల్, ఏవో నరసింహారెడ్డి, మోత్కూర్ సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు ఖలీల్, కార్యదర్శి సుంకన్న, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల్ని పనులకు తీసుకెళ్లకండి..
### ఉపాధి పనులు కల్పిస్తాం..

**:-జిల్లా విద్యాధికారి సామేల్ పలు గ్రామాల్లో పర్యటన..**
**:-ఉపాధి పనులు అన్ని రోజులు కల్పిస్తాం..వలసలు వెళ్లకండి..**

**కోసిగి, జనవరి 18, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పనులు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, పిల్లల్ని పనులకు తీసుకెళ్లరాదని, బడిలోనే ఉంచాలని వలసలు వెళ్లకుండా ఇక్కడే ఉపాధి పనులు కల్పిస్తామని జిల్లా విద్యాధికారి, కోసిగి మండల స్పెషల్ అధికారి డాక్టర్ సామేల్ కోరారు..జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా అదేశాల మేరకు శనివారం ఆయన కోసిగి ఉపాధిహామీ ఏపివో చంద్రశేఖర్, మండల విద్యాధికారిణి-2 శోభారాణి, ఎంపీడీవో వెంకటేశ్వర్లతో కలసి కోసిగిమండలంలోని దుద్ది, కోల్మాన్‌పేట గ్రామాలల్లో పర్యటించి ఉపాధి నిమిత్తం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు..ఈ సందర్భంగాదుద్ది, కోల్మాన్‌పేట గ్రామాలల్లోని కూలీలతో, ప్రజలతో ముఖాముఖీ మాట్లాడారు.. అనంతరం ఆయన ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పనులకు రాకుండా ఎక్కడో దూరంగా ఉన్న ప్రాంతాలకు వలస వెళ్లడం సరికాదన్నారు..ఈ వలసలు నిలుపుదల చేయాలంటే ప్రభుత్వం తరుపున ఏలాంటి పనులు చేస్తే వలసలు తగ్గుతాయని ప్రజలను అడిగారు.. తాము ఉపాధి పనులకు వెళ్తే సరిగా వేతనాలు ఇవ్వడం లేదని, చేసిన పనులకు సంబంధించి కూలీలు రాకపోవడంతో చేసేది లేక వలస వెళ్తున్నట్లు స్పెషల్ అధికారి దృష్టికి తీసుకొచ్చారు.. అలాగే ఉపాధి పనులు తమకు ఇచ్చిన 100 రోజుల లక్ష్యం పూర్తి చేసిన వారు పనులు కోసం వలసలు వెళ్తున్నారని, అంతేకాక ఏన్నో ఏళ్లుగా తాము వలసలు వెళ్తున్నామని ప్రజలు స్పెషల్ ఆఫీసర్‌కు చెప్పారు.. అయితే ఈ వలసలు నివారించాలంటే ఏమి చేస్తే సరిపోతుందని స్పెషల్ ఆఫీసర్ అడగగా తమకు వ్యవసాయ పనులకు గానూ అవసరమైన నీటి వనరులు ఏర్పాటు చేస్తే ఇక్కడే పనులు చేసుకుంటూ ఉపాధి పనులకు వెళ్తామన్నారు.అనంతరం స్పెషల్ ఆఫీసర్ సామేల్ మాట్లాడుతూ ప్రజలు కోరితే వారికి పండ్ల తోటల పెంపకం, గొర్రెల పెంపకం, ఇటుకబట్టీల నిర్వహణ లాంటివి కల్పిస్తామన్నారు.. అలాగే మహిళలకు కుట్టుపై శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తామన్నారు..పొదుపులో ఉండే మహిళలకు పాడి పశులను అందించేలా సహకరిస్తామన్నారు..పిల్లలతో కలసి కుటుంబాలు వలసలు వెళ్లకుండ ఉండాలని సూచించారు.. గ్రామంలో ఉపాధి పనులు కల్పించేందుకు ఉపాది సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారన్నారు.. జాబ్ కార్డు ఉన్న కూలీలు తాము కోరిన చోట, తమకు అనుకూలమైన సమయంలోనే ఉపాధి పనులు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు..ఇక వేతనాలు గురించి చర్చించగా ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి నిధులను రాష్ట్రాలకు అప్పగించేదని, కానీ ఇప్పటి నుండి కేంద్ర ప్రభుత్వమే నేరుగా కూలీ ఖాతాలోకి తాము చేసిన పనులకు సంబంధించిన వేతనాలను వేయడం జరుగుతుందని, దీంతో ఎప్పటి కూలీల వేతనాలు అప్పుడే అందుతాయన్నారు.. కావున గ్రామంలోఉపాధి పనులు కల్పించి జీవనోపాధికి కృషి చేస్తామన్నారు..అయితే తమకు సక్రమంగా ఉపాధి వేతనాలు అందడం లేదని, సకాలంలో వేతనాలు అందితే తప్పకుండా ఉపాధి పనులకు వెళ్తామని కూలీలు, గ్రామస్థులు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉపాధిహామి సిబ్బంది, టీచర్లు,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు..

## స్వచ్ఛ దివాస్ పాటిస్తామని డాక్టర్ల ప్రతిజ్ఞ

**ఆళ్లగడ్డ, జనవరి 18, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి నందు శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో ప్రభుత్వ డాక్టర్లు, సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రగా మార్చడానికి మావంతు కృషిచేస్తామని తెలిపారు. అనంతరం ఓపీలలో, ల్యాబ్‌ల్లో, వార్డుల్లో క్లినిగ్ చేసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

**దేవనకొండ,జనవరి 18,ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని డాక్టర్ కళ్యాణ్,ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన దేవనకొండ పిహెచ్‌సి నందు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాగ్యలక్ష్మి,హెచ్ఈ జయలక్ష్మి,ఎపిహెచ్ఎస్(ఎం) శ్రీధర్,ఏఎన్ఎంలు మాదమ్మ,వెంకటమ్మ,ఆశాలు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**కొలిమిగుండ్ల, జనవరి18, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర యంలో టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శివరామిరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారి కోసం మరియు రైతుల కోసం, ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీల కోసం ఎన్టీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజ్జం భాస్కర్‌రెడ్డి, గూని నాగేశ్వరరెడ్డి, నిమ్మకాయల దస్తగిరి, మీర్జాపురం రామకృష్ణుడు, మహేష్, సురేష్, శ్రీను మరియు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్ఐసీ జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించాలి

**- బీఎస్టీ భారాన్ని తొలగించండి**
**- జనవరి 20న బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేద్దాం**
**- ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు**

ఆదోనిలీగల్, జనవరి18, ప్రభాతవార్త; ఎల్ఐసీ జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ఆదోని బ్రాంచ్ అధ్యక్షులు హెచ్.ప్రకాష్, కార్యదర్శి పి.ఎస్.రవిబాబు, ఆర్.కె.లత, ఎం.నంజుడేశ్వర అన్నారు. ఈనెల 19వ తేదీన ఎల్ఐసీ జాతీయకరణ జరిగి 69 సంవత్సరాలు పూర్తి అవుతుందని వారు గుర్తు చేశారు. 245 ప్రయివేట్ ఇన్సూరెన్స కంపెనీల మోసాల నుంచి ప్రజలను కాపాడేందుకు వాటి స్థానంలో ఒకప్రభుత్వరంగ సంస్థగా ఎల్ఐసీని ఏర్పాటు చేశరన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వరంగ సంస్థగా ఎల్ఐసీని ఏర్పాటు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ ఎల్ఐసీని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత కేంద్రంలోని ప్రభుత్వంపై ఉందన్నారు. గత 69 యేళ్లుగా ప్రజల సొమ్ము, ప్రజా సంక్షేమానికి అనే నినాదంతో ఎల్ఐసీ సంస్థ, దేశ ఆర్థిక వ్యవస్థలో రూ.51 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టిందన్నారు. అనుక్షనం దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తోందన్నారు. ఎల్ఐసీ సంస్థకు వెన్నెముకగా ఉన్న 14 లక్షల మంది ఏజెంట్ల న్యాయమైన సమస్యలపై వారి సంఘాలతో చర్చించి పరిష్కరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా సిబ్బంది తగ్గిపోవడంతో పనిభారం పెరిగిందని, తక్షణమే క్లరికల్, సబ్‌స్టాఫ్ రిక్రూట్‌మెంట్ చేపట్టాలని కోరారు. ఈనెల 20న బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేయాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రతే మానవ ఆరోగ్యానికి సోపానం

**- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవీలత**




**ఆదోనిలీగల్, జనవరి18, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, మనం ఉండే పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచుకుని మనుగడ సాధించుకుంటే జీవితం సంపూర్ణంగా, ఆరోగ్యవంతంగా ఉంటుందని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవీలత పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను శానిటరీ వర్కర్లతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ మనం జీవించే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే రోగ క్రిములు కానీ, అపరిశుభ్రత నెలకొనడంగానీ జరగదన్నారు. పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నప్పుడు దోమలు, విష పురుగులు తదితర రోగ క్రిములు దరి చేరుతాయన్నారు. ఆరోగ్యం వ్యాపించి ప్రజల రోగాలబారిన పడతారన్నారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా స్వచ్ఛత చర్యలు చేపట్టినప్పుడు ఎలాంటి హానికర జీవులు కూడా దరికి రావన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్న సూత్రాన్ని ప్రతిఒక్కరూ పాటించినట్లయితే ప్రజల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు షఫీవుల్లా, పరిమళ, ఆసుపత్రి హెడ్ నర్స్ ప్రమీల, శానిటరీ సూపర్‌వైజర్ ఈరన్న, సిబ్బంది శాంతరాజు, లక్ష్మి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి పిహెచ్‌సిలో యల్‌సిడిసి కార్యక్రమంపై ర్యాలీ

**వెల్దుర్తి,జనవరి18,ప్రభాతవార్త:** మండలంలోని గోవర్ధనగిరి పిహెచ్‌సిలో శనివారం ఆ పిహెచ్‌సి పరిధిలో ఉన్న హెల్త్‌వెల్నెస్ సెంటర్లకు,సచివాలయం ఏఎన్ఎంలకు,ఆశావర్కర్లకు స్వచ్ఛందమేలు వాలంటీర్లకు ఎస్‌సిడిఎస్(లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంప్) కార్యక్రమంపై వైద్యాధికారులు డాక్టర్.శ్రీధర్‌రెడ్డి,డాక్టర్. నవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేది నుంచి ఫిబ్రవరి2వ తేది వరకు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మీ,ఫిమేల్ సూపర్‌వైజర్ నాగలక్ష్మీ,వైద్యసిబ్బంది నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే స్వచ్ఛ్ ఆంధ్ర లక్ష్యం



**నంద్యాల టెక్కె, 18 జనవరి, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, నంద్యాల ఎంపీడీఓ సుగుణ శ్రీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నంద్యాల ఎంపీడీఓ కార్యాలయంతో పాటు నంద్యాల మండలంలోని అయ్యలూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సుగుణ శ్రీ ఆధ్వర్యంలో అయ్యలూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చెత్తాచెదారంతో పాటు ముళ్లకంపలను తొలగించడం తదితర పనులు చేపట్టారు. అలాగే నంద్యాల ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న చెత్తను కార్యాలయ సిబ్బందితో కలిసి ఎంపీడీఓ తొలిగించారు. ఈకార్యక్రమాల్లో తహశీల్దారు ప్రియదర్శిని, ఎంపీడీఓ ఏఓ షాన్, ఏపీఓ శ్రీ కళారెడ్డి, ఎంఈఓ బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, సర్పంచ్ ఓబులేసు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతకై ఏకమవుదాం

**-మండల ప్రత్యేక అధికారి నాగరాజు**

**రుద్రవరం, జనవరి 14, ప్రభాతవార్తః** స్వచ్ఛతకై మనమందరం కలిసి కట్టుగా ఒకేతాటిపై ఏకమయి స్వచ్ఛ ఆంధ్ర నిర్మాణానికి తోడ్ప దదామని మండల ప్రత్యేక అధికారి నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయా శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, గ్రామ నాయకులు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నుండి ప్రధాన రహదారి వెంట నడుచుకుంటూ నినాదాలు చేస్తు అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం చేసి స్వచ్ఛతలో ప్రతి ఒక్కరు పాలుపంచుకునేలా ప్రతిజ్ఞలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ఉండేందుకు ప్రతిఒక్కరు వివిధ భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ, టిడిపి మండల కన్వీనర్ ఎల్వి రంగనాయకులు, పిఆర్ ఎఈ కమాల్ సాహెబ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుబ్రమణ్యం, పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్, ఏపీఓ ప్రతాప్, ఈఓ సుబ్బారావు, జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం సుబ్బరాయుడు, టిడిపి నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, రెవిన్యూ అధికారులు, సంజీవరెడ్డి, ఓబయ్య, పంచాయితీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది, ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దటేకూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్

**కర్నూలు అర్బన్, జనవరి 18, ప్రభాతవార్తః** కల్లూరు మండల పెద్దటేకూరు గ్రామపంచాయితీ నందు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. అలాగే గ్రామ సచివాలయాన్ని సందర్శించిన అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడం, సలహాలు, సూచనలు చేశారు. ఎంఎస్ ఎంఈ హౌస్ హోల్డ్ సర్వే, పిపిసిఎస్, హౌసింగ్ మొదలైన కార్య క్రమాలపై రివ్యూ నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల స్పెషల్ అఫీసర్ దీప్తి, డిఎల్‌డిఓ జి రమణారెడ్డి, ఎంపీడిఓ జిఎన్ఎస్ రెడ్డి, ఈఓఆర్డీ జి నగేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సతీష్, గ్రామ సర్పంచ్ పద్మావతి, ఎంపిటిసి ఎస్ మునిస్వామి, పంచాయితీ కార్యదర్శి సంజీవరావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## నిరంతర పరిసరాల పరిశుభ్రతే స్వచ్ఛ దివాస్ లక్ష్యం

చాగలమర్రి, జనవరి 18, ప్రభాతవార్తః నిరంతర పరిసరాల పరిశుభ్రతే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని మండల ప్రత్యేక అధికారి ముస్తాక్ అహమ్మద్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం నుండి వివిధ శాఖల అధికారులతో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయితీల్లో, మురిగి వాడల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని ముమ్మరంగాచేపట్టి పట్టణంలోని వివిధ కాలనీల్లో చెత్తతో పాటు ముళ్ళపొదలను కూడ తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్, పంచాయితీ విస్తణాధికారి తాహిర్ హుసేన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఎఈలు కొండారెడ్డి, జగ్గయ్య, ఏవో రంగ నేతాజీ, స్వచ్ఛ భారత్ మండల కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపిని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం..!

**ఆదోని,జనవరి 18,ప్రభాతవార్త:** ఏపిని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దుదామని సబ్ కలెక్టర్(ఇంచార్జ) అజయ్ కుమార్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మండగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో ఉన్న చెత్తాచెదారాన్ని సిబ్బంది చేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు,ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,రజకా కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి,సంబంధిత అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్....

**- ఎన్టీఆర్ సేవలు మరువలేనివి**
**- టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య**
**- ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు**



**కౌతాళంరూరల్, జనవరి18, ప్రభాతవార్త;** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) అని, ఆయన సేవలు మరువలేనివని మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య అన్నారు. ఈ మేరకు శనివారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారం చేపట్టేలా కృషి చేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఒక ఆప్తుడిగా, అన్నగా, మహిళలకు సమాన ఆస్తి హక్కు, పట్వారీ వ్యవస్థ రద్దు, పేదవాడికి రూ.2కే కిలో బియ్యం ఇస్తూ తెలుగు వాడి కీర్తిని నలుమూలల చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. తెలుగు వాడి కీర్తిని ప్రపంచ దేశాలకు పరిచయం చేశాడన్నారు. ఇటు రాజకీయాల్లోనూ, అటు సినీ రంగంలో రాణించాడన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడివప్పగౌడ్, వెంకటపతిరాజు, టిప్పుసుల్తాన్, సొద్రి బసవరాజు, సుబ్రహ్మణ్యంరాజు, పట్టాభి, హాల్వి సిద్దప్ప, రామలింగన్న, కురువ వీరేష్, మూకన్న, మారెప్ప, చంద్రన్న, గిరి, కర్రె బసవన్నగౌడ్, లక్కే గోవిందు, చంద్రప్పగౌడ్, నరసప్ప, అయ్యప్ప, సురేష్, సన్నప్ప, చిన్న సిద్ధయ్య, బసవరాజు, కురువ నగేష్, యువ నాయకులు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.

## కోడుమూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**కోడుమూరు,జనవరి 18, ప్రభాతవార్త ః** దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం కోడుమూరులో టీడీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కోడుమూరు తాలుకా టిఎన్‌టియుసి అధ్యక్షులు బి.గోపాల్‌నాయుడు,ప్రధానకార్యదర్శి ఇ.బడెసా గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముందుగా వారు దివంగత ఎన్.టి.రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీడీపీ నాయకులు గోపాల్ నాయుడు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆశాజ్యోతి,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన స్వర్గీయ నందమూరి తారాకరామారావు అందించిన సేవలను ఎన్నటికీ మరువలేమన్నారు. రాష్ట్రంలో టీడీపీ పాలనతోనే విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత ఆ మహానేతకే చెల్లిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాలమునుస్వామి,బ్రిటీష్ రాముడు,నారాయణ,డ్రైవర్ క్రిష్ణ,డీలర్ క్రిష్ణ,హనుమంతు,మధు,జంగాల కిట్టు,పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**- ఎంపీడీఓ వరలక్ష్మి**

**హాలహర్వి, జనవరి18, ప్రభాతవార ;** గ్రామాల్లో ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగాశనివారం మండలకేంద్రమైన హాలహర్వి, గూళ్యం, చింతకుంట తదితర గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల ఎలాంటి వ్యాధులు వ్యాప్తి చెందవని ఆమె సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో డ్రెయినేజీ కాలువలు, మురుగునీరు తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండా దోమల నివారణ మందులు స్ప్రే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉలిగమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చందన, చంద్రావతి, పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్, రామాంజనేయులు, శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు శాంతి, శ్రీదేవి, మేరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత....

**గడివేముల, జనవరి18, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీఓ వాసుదేవగుప్త, టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి అన్నారు. అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా శనివారం ఎంపీడీఓ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కొత్త బస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడి పరిశుభ్రత పెంపొందించడానికి స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేశారు. ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవణమ్మ, మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ జవహర్‌బాబు, తహసీల్దార్ వెంకటరమణ, ఈఓపీఆర్‌డీ మహిధర్, మండల వైద్యాధికారి కిరణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**- నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు**
**- ఎన్టీఆర్ ఆశయాలను సాధించాలని మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి పిలుపు**

**గడివేముల, జనవరి18, ప్రభాతవార్త;** టీడీపీ పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం గడివేములలోని టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి స్థలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీని స్థాపించిన అతి తక్కువ కాలంలోనే అధికారంలోకి వచ్చి దేశానికే తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్ అని ఆయన సేవలను కొనియాడారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల వద్దకే పాలన తెచ్చారని ప్రశంసించారు. ఎన్టీఆర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు శకునాల శివశంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, కొత్త బోయ మల్లికార్జున, సీనియర్ టీడీపీ నాయకుడు సంజీవరెడ్డి, కొర్రపోలూరు డీ.వి.రమణ, ఐటీడీపీ నాయకులు బిలకలగూడూరు వలి, ఆర్లగడ్డ ఈశ్వర్‌రెడ్డి, దేశం రమణారెడ్డి, దేశం సుబ్బారెడ్డి, యువ నాయకులు దేశం శివనాగిరెడ్డి, రాజారెడ్డి, హేమసుందర్‌రెడ్డి, టీడీపీ, జనసేన అభిమాని రఫీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ వైకుంఠవాసుడికి శివస్వాముల పూజలు

**- వెంకటేశ్వరుడి పూజలో పాల్గొన్న శివస్వాములు**
**- గోవింద నామస్మరణతో బాలాజీ ఆలయం**

**గడివేముల, జనవరి18, ప్రభాతవార్త;** మండ లకేంద్రమైన గడివేములలోని శివదీక్ష స్వాములు శనివారంనాడు బూజునూరు, బిలకలగడూరు జిందాల్ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బూజునూరు వెంక టేశ్వరస్వామి ఆలయం వద్ద అర్చకులు బ్రహ్మయ్య ఆచారి మంత్రోచ్చరణ నడుమ శివస్వాముల భక్తిశ్రద్ధలతో గోవింద నామ కీర్తనలతో కలియుగ వెంకటేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించారు. అనంతరం జిందాల్ బాలాజీ ఆలయం వద్ద శివస్వాములు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివదీక్ష స్వాములు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేసిన
### జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

**కొలిమిగుండ్ల, జనవరి18, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం నంద్యాల జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సిబ్బంది పనితీరు పై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విధుల పట్ల అత్యంత బాధ్యతయుతంగా పనిచేయాలని ఆసుపత్రికి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీ

**కొలిమిగుండ్ల, జనవరి18, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మరియు చింతలాయిపల్లె గ్రామంలో ఎంపిడివో ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, మొక్కల పెంపకం తదితర వాటి పై ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల 3వ శనివారం గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో ప్రసాదరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, స్థానిక వైద్యులు హరిచరణ్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుగులేని ప్రజా నాయకుడు ఎన్టీఆర్

**చాగలమర్రి, జనవరి 18, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తిరుగులేని ప్రజా నాయకుడిగా నిలిచిపోయారని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష పేర్కొన్నారు. శనివారం స్థానిక పోస్టాఫీసు ఎదురుగా ఉన్న నాల్గవ ఎంపిటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు కార్యాలయం వద్ద నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో వృద్ధులకు, వికలాంగులకు మొట్టమొదటగా పింఛన్ వ్యవస్థను తీసుకువచ్చిన మహానాయకుడని, అలాగే కిలో బియ్యం రెండురూపాయల పథకం ప్రవేశపెట్టి ఎందరో పేదలకు పట్టెడు అన్నం మహనీయుడుగా నిలిచిపోయారన్నారు. ప్రపంచ దేశాల్లో తెలుగుజాతి కీర్తిని చాటిచెప్పిన మహనీయుడని పార్టీ స్థాపించి మొట్టమొదటిలోనే తిరుగులేని శక్తిగా అవతరించి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారన్నారు. ముఖ్యమంత్రి పీఠానికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడని ప్రతి తెలుగుజాతి బిడ్డ తల ఎత్తుకొని తిరిగేలా పాలన అందించారన్నారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మౌలాలి, బికారి, ఎస్ఎంసి చైర్మన్ జల్లా గౌస్, అజీం, హనీఫ్, బారిక్ చామల్, గాంధీ, టైలర్ ఖాదర్ తదితరులున్నారు.

# రుణ చెల్లింపులపై రైతులకు అవగాహన కల్పించండి : జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డిజిఎం



**నందికొట్కూరుటౌన్, జనవరి 18, ప్రభాతవార్త :** పంటల ఉత్పత్తి కోసం వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతులు వాటిని నిర్ణీత తేదీ లోగా తిరిగి చెల్లించే పద్దతుల గురించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డిజిఎం ఉమామహేశ్వరరెడ్డి ఉద్యోగులు, సిఈఓలకు సూచించారు. స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో శనివారం బ్రాంచ్ మేనేజర్ వెంకటరమణ అధ్యక్షతన సహకార సంఘాల సిఈఓలు, బ్యాంకు సిబ్బందితో డిజిఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చాలా మంది రైతులు పంటల పెట్టుబడుల కోసం తమ బ్యాంకులో రుణాలు తీసుకుంటున్నారని, అయితే రుణం తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ వాటిని తీర్చడంలో చూపకపోవడంతో అపరాధ రుసుములు వారిపై పడుతున్నా యన్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా పెండింగ్ బకాయిలు పెరుగుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా రైతులు రుణం పొందే సమయంలోనే వాటిని ఎపుడెపుడు ఎంతెంత చెల్లిస్తే ఎంత రుణ భారం తగ్గుతుంది, వడ్డీ కూడా ఎంత మేర తగ్గుతుంది, సకాలంలో రుణాలు చెల్లిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సాహకాల గురించి సిబ్బంది తెలియజేస్తే రైతులు చైతన్యవంతులై రుణాలు సకాలంలో చెల్లిస్తారన్నారు. రైతులకు రుణం ఇస్తేనే సరిపోదని, కాలానుగుణంగా వారికి ఎప్పటికపుడు సెల్ ద్వారా మెసేజ్‌ల రూపంలో చెల్లింపులపై అలర్ట్ చేస్తే మంచి ప్రయోజనం ఉంటుందన్నారు. రైతులు విధిగా ఈకెవైసీ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సూపర్‌వైజర్ చక్రపాణిరెడ్డి, వివిధ సొసైటీల సిఈఓలు రబ్బాని, ఖాజా మొహిద్దీన్, అశోక్‌కుమార్, మల్లికార్జున, చంద్రశేఖర్‌గౌడ్, బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధార్ క్యాంపులు ఉపయోగించుకోండి



**వెలుగోడు, జనవరి 18, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలో జివిడబ్ల్యుఎస్ మరియు విఎస్‌డబ్ల్యుఎస్ విజయవాడ వారి అదేశాల 21 నుంచి 24వ తేది వరకు 0 నుంచి 6 సంవత్సరాల వయసు గల పిల్లలకు ప్రత్యేక అధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడిఓ మధుసూధన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక క్యాంపు మండలంలోని అంగన్‌వాడీ సెంటర్ల నందు 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా అధార్‌కార్డు నమోదుచేసుకోవడానికి ఈక్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. 21 మరియు 22 తేదిల్లో వెలుగోడు 1, 12, 14, 15, 16 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి గండిపేట అంగన్వాడీ కేంద్రం నందు 6, 7, 8, 9, 10, 11, 13, 19 కేంద్రాలకు సంబంధించి జమ్మీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో 23, 24 తేదిల్లో 2, 3, 4, 6 7 8 18 కేంద్రాలకు సంబంధించి అంగన్వాడీ సెంటర్ 4 నందు 23, 24 తేదిల్లో రేగడగూడురు గ్రామానికి అన్నికేంద్రాలు అంగన్‌వాడీ సెంటర్ 3 నందు డిజిటల్ అసిస్టెంట్ నాగేంద్రబాబు, మల్లిఖార్జున నాయక్‌లు అపరేటర్లుగా వ్యవహారిస్తారనా న్నరు. పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడీ వర్కర్లు సమన్వయంగా పనిచేసి మండలంలోని అంగన్వాడి సెంటర్‌లలో ప్రతి పిల్లవానికి అధార్ నమోదుచేసి 100 శాతం పూర్తిచేయాలని ఆయన సూచించారు. అలాగే ఏవరికైనా బయోమెట్రిక్ తప్పనిసరి అవసరం ఉన్నవారు కూడ నమోదుచేసుకోవచ్చన్నారు.

## సూగూరులో స్వచ్ఛ దివస్‌పై అధికారుల ర్యాలీ



**సూగూరు(మంత్రాలయం), జనవరి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరులో స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై శనివారం ర్యాలీ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి స్వామినాథం, నాయకులు లక్ష్మయ్య, ఉపసర్పంచ్ గోపినాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతివీధికితి రుగుతూ గ్రామాల స్వచ్ఛతపై ప్రజలకు అవ హన కల్పించారు. అనంతరం సచివాలయ సమీపంలో స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారు. ప్రధాన రోడ్డుపైఉన్న మురుగును తొలగించారు. కావున గ్రామ ప్రజలు తమ ఇంటిచుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచుకోవాలని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇశ్రాయేలు, నాగరాజు సచివాలయ ఉద్యోగులు విపిఎ సాయివంశీ, మహిళా పోలీస్ సులోచన. వెల్ఫేర్ అసిస్టెంట్ నవీన, ఏఎన్ఎం రాజేశ్వరి, గ్రామ సర్వేయర్ నాగమణి, విఆర్ఓ శ్వేత, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం

**నంద్యాల, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2025లో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో డ్రైవర్లకు, వాహన చోదకులకు శాంతిరాం మెడికల్ కళాశాల వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అందరికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలుమరియు రోడ్డు భద్రత నియమాలను ఎలా పాటించాలని పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం వచ్చిన వారికి ఉచిత కంటి వైద్య పరీక్షలు, బి.పి. షుగర్, ఈసిజి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 200 మందికి చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి ఐశ్వర్యరెడ్డి, శాంతిరాం మెడికల్ కళాశాల డాక్టర్లు డా. విష్ణువర్ధన్‌రెడ్డి, నస్మా, అంజనీబార్గవి తదితరులు పాల్గొన్నారు.

## కుల ధృవీకరణ పత్రాలపై తహశిల్దార్ విచారణ



**సూగూరు(మంత్రాలయం), జనవరి 18, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు ధరఖాస్తు చేసుకున్న కుల ధృవీకరణ పత్రాలపై మండల తహశిల్దార్ సల్కాపుర ం రవి శనివారం విచారణ చేపట్టారు. మండల పరిధిలోని సూగూరు, చెట్నహాళి ్ళ, రాంపురం, 52-బసాపురం గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల విఆర్ఓలతో వివరాలు సేకరించారు. ముఖ్యంగా మాల దాసరి, మాదాసి కురువ కుల దృవీరణ పత్రాలపై విచారణ చేశారు. ఆన్‌లైన్‌లో ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, వీరు ఏకులానికి చెందినవారు తదితర వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల విఆర్ఓలు కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని, దరఖాస్తుదారుడి పూర్వాపరాలు తెలుసుకొని పత్రాలు మంజూరు చేయాలని తహశిల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జయరాంరెడ్డి, ఆయా గ్రామాల విఆర్ఓలు శ్వేత, భీమయ్య, హరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి



**హొళగుంద, జనవరి 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక బస్టాండ్‌లో తెదేపా వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ జయంతిని తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి, తెదేపా సీనియర్ నాయకులు దిడ్డి మల్లయ్య, ఎర్రిస్వామి, ఆంజనేయులు, బసవ, ద్వారకనాథ్, యువ నాయకుడు ముల్లామొయిన్, తిప్పేష్, అబ్దుల్ రహిమాన్, వలిభాషలు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పనులు చేపట్టిన ఘనత ఎన్‌టిఆర్‌దేనన్నారు. రూ. 2కిలో బియ్యం ఇచ్చి పేదల కడుపు నింపారని, పేదలకు ఇళ్లస్థలాలు, పక్కా గృహాలు నిర్మించారని అలాగే మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కిందన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం ఢిల్లీకి పాకే విధంగా పాలన కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుండిపెంటలో ఎన్.టి.ఆర్.కు ఘన నివాళి



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి18, ప్రబాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలం మండలం, సుండిపెంట గ్రామంలో శనివారంనాడు నటసార్వ బౌముడు, టి.డి.పి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత నందూరి తారక రామారావు 29వ వర్దంతిని నిర్వహించారు. శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు సుండిపెంట వెస్ట్రన్‌కాలనీలో గల నందమూరి తారక రామారావు విగ్రహంనకు శ్రీశైలం మండలం తేదేపా నాయకులు అడుసమల్లి సుబ్బారావు, కాతారామిరెడ్డి, ఉమా, బాషా, మల్లేష్, ప్రవిణ్‌తేజ, రమణ, ప్రేమ్‌కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి పలువురు మాట్లాడుతూ ఎన్.టి.ఆర్. తెలుగు జాతికి ఆయన చేసిన సేవలను మరువలేవని అన్నారు. తేదేపాకు కార్యకర్తలే కొండంత బలం అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరంను చాటిచెప్పింది తేదేపానని కొనియాడారు. ఎన్.టి.ఆర్ నడచిన బాటలోనే పేదల పెన్నిదిగా ఉంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సంక్షేమం, అబివృద్ధిని సమాకాలికంగా ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని తెలిపారు. భవిషత్ తరాలను దృష్టి ్టలో ఉంచుకోని ముఖ్యమంత్రి పనిచేయడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నియేజకవర్గం అబివృద్ధికి పాటుపడటం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల సమస్యలను నిరంతరం అడిగితెలుసుకుంటూ వాటిని పరిస్కార దిశగా పనిచేయడం జరుగుతుందని పేర్కన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి కార్యకర్తలు



**మంత్రాలయం, జనవరి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు శనివారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో వీరు పార్టీలో చేరారు. వీరికి శ్రీనివాస్‌రెడ్డి టిడిపి పార్టీ కండువాలు కప్పిసాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సూగూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కురువ ఈరన్న, గొర్రెల పెంపకందారుల మాజీచైర్మెన్ నాగేంద్రప్ప, భీమేష్‌తో పాటు 100 మంది అదేవిధంగా మంత్రాలయంకు చెందిన మొండి హనుమంతు, తిక్కస్వామి తదితర 15 కుటుంబాల వారు టిడిపిపార్టీలో చేరారు. టిడిపి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలియజేశారు. పార్టీమీకు ఎల్లప్పుడూ అ ండగా ఉంటుందని శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్, ఎల్లారెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, విజయరామిరెడ్డి, పవన్‌కుమార్, వట్టెప్ప నరసింహులు సూగూరు కార్యకర్తలు బసవరాజు, అంజినప్ప, వీరనాగుడు, మంత్రాలయం కార్యకర్తలు మహేష్, రాముడు, గురురాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్



**హొళగుంద, జనవరి 18, ప్రభాతవార్త:** స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేవిధంగా చర్యలు చేపడతామని ఎంపిడిఓ విజయలలిత, తహశీల్దార్ సతీష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ తనయుడు పంపాపతి, ఈఓపిఆర్‌డి, తెదేపా నాయకులు ఉవ్వలూరు కాడప్పలు అన్నారు. శనివారం హొళగుందలో పలుచోట్ల పంచాయతీ సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలని సూచించారు. గ్రామంలోని ప్రతిఒక్కరు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ప్రహ్లద్, నాగరాజు, దామోదర్, సూరాంజిని, పంచాయతీ సిబ్బంది, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తాల కోసం ఎదురు చూస్తున్న క్యాన్సర్ భాధితురాలు లక్ష్మమ్మ

**నంద్యాల హాస్పటల్, జనవరి 18, ప్రభాతవార్త:** పట్టణంలోని దేవనగర్‌కు చెందిన నిరుపేద లక్ష్మమ్మ, వెంకటేశ్వర్లు దంపతులు చిత్తు కాగితాలు సేకరిస్తూ జీవిస్తున్నారు. వీరికి అయిదు మంది సంతానం. ఇటీవలే దేవనగర్ లక్ష్మమ్మ ఆనారోగ్యానికి గురి కావడంతో వైద్యశాలలో చేర్చారు. డాక్టర్లు చికిత్సలు నిర్వహించి క్యాన్సర్ అని అది తీవ్రస్థాయిలో ఉందని తేల్చారు. భర్త మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా వదిలి వేదయం, అయిదు మంది సంతానంతో ఆమె వారిని పోసించ లేక క్షణం క్షణం క్షీణిస్తున్న ఆమె నరకయాతన పడుతు ఆపన్న హస్తాల కోసం ఎదురు చూస్తు సత్రంలో జీవిస్తున్న లక్ష్మమ్మ ఆదుకోవాలని కోరుతన్నది. చుట్టు ప్రక్కల వారు తాత్కాలికంగా తమకు తోచిన సహాయం అంధిస్తున్నారు. కావున ఇప్పటికైన అధికారులు, నాయకులు స్పంధించి లక్ష్మమ్మను ఆదుకొని ఆమె పిల్లలకు తగిన వసతి కల్పించాలని పలువురు కోరారు.

## జొన్నగిరిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



**తుగ్గలి, జనవరి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామి ఆద్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామి మాట్లాడుతూ అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతంగా జీవించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్ది దేశంలోనే అగ్రగామిగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎపిపి అద్దంకి ఎర్రనాగప్ప, విఆర్ఓ కాశీ రంగస్వామి, సచివాలయ పంచాయతీ సెక్రటరీ పద్మావతి, వెల్ఫేర్ అసిస్టెంట్, టిడిపి నాయకుడు బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, కావలి అంజి, జై చంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో వాహనాల తనిఖీల్లో ఆత్మకూరు ఎం.వి.ఐ



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి18, ప్రబాతవార్త:** హైదరబాద్ నుండి శ్రీశైలం వచ్చే వాహనాలను, మరియు దోర్నాల నుండి శ్రీశైలం వైపు వచ్చె ప్రవేటు వాహనాలను ఆత్మకూరు ఎం.వి.ఐ అధికారి ఎ.సత్యనారాయణరెడ్డి శ్రీశైలంకు సమీపంలో ముఖద్వారం వద్ద శనివారంనాడు తనిఖీలు చేసారు. వాహనదారుల వద్ద సరియైన దృవికరణ పత్రాలు ఉన్నాయా లేదా అనే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే విధంగా డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. వాహన డ్రైవర్ తప్పకుండా యూనిఫాం దరించాలని, వృత్తిపట్ల అంకిత బావంతో మెలగాలని సూచించారు. ప్రయాణిలకులను క్షేమంగా గమ్యాన్ని చేర్చేతవరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేగం కన్నా సురక్షిత ప్రయాణం మిన్న అనేది డ్రైవర్లు గుర్తుంచుకోవాలని తెలిపారు. రోడ్డు బద్రతా మాసోత్సవాలను నిర్వహించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరుగుతుందని వ్యాక్యనించారు. రహాదారి నియమ నిబంధనలను డ్రైవర్లు పాటించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని కోరారు. డ్రైవర్లు అనే వారు రహాదారి ప్రమాదాలు జరగకుండా నడపగలిగితే ప్రయాణికులు క్షేమంగా ఉండగలుగుతారని తెలిపారు. వాహనంలో సామార్ధ్యంకు మించి ప్రయాణికులను తీసుకుపోకుడదని చెప్పారు. డ్రైవర్లు క్షేమంతో పాటు ప్రయాణికులు క్షేమం కూడా అవసరమేనని తమశాఖ ఎప్పటికప్పుడు అవగాన కల్పిస్తూ వాహనం నడపడంలో పూర్తిస్థా యిలో అనుభవం ఉన్న తరువాతనే వాహనదారులకు పరిక్షలు నిర్వహించి లైసన్సు గుర్తింపు కార్డులను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు తమ సూచనలు పాటించాలని వారు కోరారు.

## పేదలకు పట్టెడు అన్నము పెట్టిన మహా వ్యక్తి ఎన్.టి.ఆర్.



**కోవెలకుంట్ల, జవవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న పేదలందరికి మూడు పూటల అన్నము పెట్టిన మహామనిషి స్వర్గీయ నందమూరి తారకరామారావుని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి అన్నారు. శనివారము స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక తెలుగు దేశం కార్యాలయంలో అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాల్లు అర్పించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి యద్దేశ్చగా పాలిస్తున్న తరుణంలో తెలుగు వారి అత్మ గౌరవమును కాపాడటానికి పార్టి ఏర్పాటు చేసి కేవలము 9 నెలల్లో పార్టి అదికారములోకి తెచ్చిన ఏకైక వ్యక్తి యన్‌టిఅర్ అన్నారు. అదికారములోకి రాగా 2 రూపాయలకే కిలో బియ్యం పథకము ప్రవేషపెట్టి ఎంతో మంది అబాగ్యులకు కడును నిండా అన్నము పెట్టారని చెప్పారు. అలాగే అనగారి కులాలకు చట్ట సభలో రిజర్వేషన్ కల్పించారని చెప్పారు. అయన చేసిన కృషా వల్లనే ఎంతో మంది నేడు చట్ట సభలో కూర్చకుంటున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో యంగోవిందిన్నె బాలరాజు, బుచ్చన్న, చిన్న వెంకటసుబ్బారెడ్డి, జడ్డు వెంకటరమణారెడ్డి, వల్లంపాడు సర్పంచుజగదీశ్వరరెడ్డి నాగేశ్వరరెడ్డి బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ అవిష్కరణ



**కర్నూలు హాస్పిటల్, జనవరి 18, ప్రభాతవార్త:** జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి శనివారం అవిష్కరించారు. కార్యక్రమానికి 17వ వార్డు కార్పొరేటర్ కైప పద్మావతి, కెవి సుబ్బారెడ్డిలు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు పి సత్యనారాయణ రాజు, చీఫ్ పాటర్న్ ఎల్ జగదీష్ కుమార్ మరియు కర్నూలు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి కృష్ణ, సహాధ్యక్షులు ఈ సురేష్ గౌడ్, ఉమల నాయక్, సింగోటం, ట్రెజరర్ కిరణ్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, మల్లిఖార్జునలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**వెలుగోడు, జనవరి 18. ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో నందమూరి తారక రామారావు వర్ధంతిని శనివారం తెదేపా నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుగంగ జలాశయం వద్ద ఆయన విగ్రహానికి తెదేపా సీనియర్ నాయకులు అమీర్ అంజా, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్, జాకీర్ ఉశేన్, రసూల్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసి మానవతావాదిగా నిరుపేదల ప్రజల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహానీయుడు అన్నారు. బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాంధికారంలో భాగస్వామ్యం కలి ్పించిన సంఘ సంస్కరణను తీసుకువచ్చింది ఎన్టీఆర్ అన్నారు. అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశమని నిరూపించిన మహానాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయసాధనలో అనుక్షణం పనిచేస్తామని దేశంలోని తెలుగుజాతి నంబర్ వన్ స్థానానికి తీసుకువస్తామన్నారు.

## ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని చిన్నహ్యాట శేషగిరికి కేటాయించాలి

**:- ఎస్‌డిపిఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హామీద్**



**హొళగుంద, జనవరి 18, ప్రభాతవార్త:** ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని చిన్నహ్యాట శేషగిరికి కేటాయించాలని ఎస్‌డిపిఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు ఎఫ్ అబ్దుల్ హామీద్, ఎన్ సుభాన్‌లు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రెండో విడత నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్‌సి రిజర్వుడుకు కేటాయించడంతో అందరి చూపు హొళగుంద దళిత సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి వైపు మళ్లిందని ఆయన గత 30సం॥లుగా తెదేపా బలోపేతం కోసం కృషి చేస్తున్నారని అలాగే రైతుల సమస్యలపై పోరాటం చేశారన్నారన్నారు. నియోజకవర్గంలో అపార అనుభవం ఉన్న దళిత సీనియర్ నేత, దళిత వర్గంలో మంచి పట్టున్న నేత అంతేకాకుండ అందరి మనోభావాలను గౌరవించే గుణం, అందరిని కలుపుకునిపోయే స్వభావం కలిగిన వ్యక్తి శేషగిరి అని అన్నారు. ఇప్పటివరకు హొళగుంద మండలానికి తగిన గుర్తింపు లేదని ఇప్పటికైనా హొళగుంద మండలానికి సముచిత స్థానం కల్పిస్తూ ఈసారి హొళగుంద మండలానికి చెందిన చిన్నహ్యాట శేషగిరికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌డిపిఐ ఆలూరు అసెంబ్లీ కార్యదర్శి ముల్లా హాఫీజ్, ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కార్యదర్శులు సలాం, కోశాధికారి అల్లాబకాష్‌లు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు షరతులు లేని బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

**దేవనకొండ, జనవరి 18, ప్రభాతవార్త:** కౌలు రైతులకు షరతులు లేని బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఏపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె తిమ్మయ్య, రైతుసంఘం మండల గౌరవ అధ్యక్షులు వై కండప్పలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం దేవనకొండ ఏపిజిబి బ్యాంకు కౌలు రైతులతో ధర్నా నిర్వహించి అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకి సాగు భూమి విస్తీర్ణం తగ్గుతుందన్నారు. జనాభా పెరుగుదల అధికమవుతుందన్నారు. భూమిని కౌలుకు చేసే ప్రతిరైతుకు పేదవాడేనని గమనించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం కౌలు రైతులకు ఎటువంటి జామీను అవసరం లేని వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు శేఖర్, కృష్ణ, మనోహర్, కవులన్న, పటేల్, రామాంజి, రఫీ, నరేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర కృషీవలుడు సుమాల చిన్న దుర్గన్న



**ఆదోని, జనవరి 18, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో అక్షర కృషీవలుడు ప్రిన్సిపల్ సుమాల చిన్న దుర్గన్న ఉరఫ్ జైపాల్ విద్యార్థులను తీర్చిదిద్దుతూ సమాజంలో తన పాత్ర ఉండేందుకు పరిశోధన చేసి డాక్టరేట్ అవార్డు అందుకోవడం శుభపరిణామం అని అరసం జిల్లా అధ్యక్షుడు కలం ప్రహ్లాద అన్నారు. శనివారం పట్టణంలోని అరుణోదయ పాఠశాలలో డాక్టరేట్ అవార్డు గ్రహీత సుమాల చిన్న దుర్గన్నకు మిత్రులు, బంధువులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద మాట్లాడుతూ దళిత గ్రామీణ కుటుంబ నేపథ్యంలో ఎన్నో సవాళ్ల మధ్యన విద్యాభ్యాసం కొనసాగించి అంచెలంచెలుగా ఎదిగి అధ్యాపక వృత్తి చేపట్టి ప్రిన్సిపల్ స్థాయికి ఎదిగారన్నారు. వృత్తిలో కొనసాగుతూ నిత్య గ్రంథ పఠనాలు ద్వారా సమాజంలో జరుగుతున్న పరిణామాలు పరిశీలించి అధ్యయనం చేసేందుకు ప్రణాళికలు రచించుకున్నారన్నారు. జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ దివాకర్‌రెడ్డి, శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజనీతి శాస్త్రం విభాగ అధిపతి ఆనంద నాయుడు పర్యవేక్షణలో ఇండియా-పాకిస్తాన్ సంబంధాలు, ద్వైపాక్షిక శాంతి ప్రక్రియపై పరిశోధన చేయడం గొప్ప విషయమన్నారు. ఉన్నత స్థితికి చేరుకున్న సామాజిక సేవ మెండుగా నింపుకొని నిరుపేద విద్యార్థులకు చేయూత ఇస్తూ నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. అంతకుముందు డాక్టరేట్ చిన్న దుర్గన్నను శాలువా, పూలమాలతో సత్కరించి పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నాగన్న, దేవసహాయం, వెంకటేశ్వర్లు, బోజ, దశరథరాముడు, బంధువులు రామలింగ, మోహన్, బతుకన్న, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్



**ఆస్పరి, జనవరి 18, ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని సొసైటీ మాజీ డైరెక్టర్ క్రిష్ణయాదవ్, మాజీ ఎంపిటిసి వెంకటేష్, మాజీ మండల కన్వీనర్ తిమ్మన్నలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కు వద్ద ఎన్‌టిఆర్ 29వ వర్థంతి ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తెలుగు వారి ఆత్మగౌరవ ప్రఖ్యాతిని తెలుగు సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పాడన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్‌టి రామారావు తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన ప్రజా నాయకుడని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల కోసం రూ. 2లకే కిలో బియ్యం అందించిన మహానీయుడు రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నరసప్ప, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, నాయకులు సంజన్న, రాజశేఖర్, గోపాల్, ప్రకాష్, సుదర్శన్, వీరేష్, శ్రీను, రామాంజి, వీరేష్, మహానంది, రవి, తిమ్మప్ప, ఉపేంద్ర, మోహన్ పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు

**ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం**
**కేకులతో సంబరాలు చేసిన తెలుగు తమ్ములు**
**నేటికి ప్రజలో చరగని ముద్ర వేసుకున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు**



**ఆత్మకూరు, జనవరి18, ప్రభాతవార్త:** టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో తెలుగు తమ్ములు పెద్ద ఎత్తున్న సంబరాలు నిర్వహించుకున్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో రక్తదాన శిభిరంను విజయవంతంగా కొనసాగించారు. ముందుగా పట్టణంలోని గౌడ్ సెంటర్‌లో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నియోజకవర్గ నాయకులు కేసికేనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు జెట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు నాగూర్‌ఖాన్ ఆధ్వర్యంలో కేక కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నేటికి ప్రజలో చరగని రాజకీయ ముద్రగా వేసుకున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. సిని పరిశ్రమలో ఒకవైపు నట విశ్వరూప విఖ్యాతిని ప్రదర్శించి ప్రజలకు చేరవైయ్యారన్నారు. మరోవైపు రాజకీయంగా టిడిపి పార్టీని స్థాపించి నేడు ఎన్నో సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులు నిర్మించి బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హోటల్ క్రిష్ణయ్య, వార్డు కౌన్సిలర్లు మోమిన్ గౌస్‌లాజం, కలిముల్లా, కొండలరావు, శివశంకర్‌శర్మ, మహిళ నాయకురాలు ఉమాదేవి, సరోజ, శిరిష, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన ఆళ్లగడ్డగా తీర్చిదిద్దేవిధంగా కృషి




**ఆళ్లగడ్డ, జనవరి 18, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డను పరిశుభ్రమైన స్వచ్ఛతగల ఆళ్లగడ్డగా తీర్చి దిద్దేవిధం గా కృషిచేస్తామని ఆళ ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిశోర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించే విధంగా ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచేందుకు శనివారం మున్సిపల్‌కార్యాలయం నుండి నాలుగు రోడ్ల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర ్భంగా మున్సిపల్ కమిషనర్ కిశోర్ మాట్లాడుతూ స్వచ్ఛత పరిశుభ్రతపై అందరు అవగాహన కలిగి ఉండాలనా న్నరు. అలాగే చెత్తను రోడ్లపై వేయకుండా నిర్ణయించిన తొట్టిలలో వేయాలని, తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి చెత్త బండ్లలో వేయాలన్నారు. ఆళ్లగడ్డను పరిశుభ్రంగా ఉంచగలిగితే ఆరోగ్యకరమైన ఆళ్లగడ్డగా మారుతుందని ఆదిశగా స్వచ్ఛతపై పరిశుభ్రతపై దృష్టిసారించాలని ఆయన తెలిపారు. అనంతరం అపరిశుభ్రంగా ఉన్న వివిధ ప్రాంతాలను అధికారులతో కలిసి శు భ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, కౌన్సిలర్ ఉశేన్‌బాష, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకుంటాం

**- బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే : టీడీపీ ఇంచార్జ్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి**



**కోడుమూరు, జనవరి 18, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చేనేత కార్మికుల కుటుంబాలను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డి.విష్ణువర్ధన్‌రెడ్డిలు పరామర్శించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను వారు సందర్శించారు. ముందుగా నేతలు పోస్టుమార్టం కేంద్రంలో ఉన్న మృతుల భౌతికాయలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు ఈ ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై ఇక్కడి టీడీపీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత నేతలు బాధిత కుటుంబాల వారితో మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి అండగా ఉంటామని టీడీపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయంను అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని హామిచ్చారు. తనకు కోడుమూరులో చేనేత కుటుంబానికి చెందిన దివంగత సినియర్ రాజకీయ నేత సి.బి సత్యనారాయణతో ఉన్న రాజకీయ సంబందాల గురించి బాదిత కుటుంబాలతో గుర్తుచేశారు. ఇలాంటి సంఘటన జరగడం బాదాకర మిషయమన్నారు. వీరి వెంట స్థానిక టీడీపీ నాయకులు కె.యి మల్లికార్జునగౌడ్, బి.గోపాల్‌నాయుడు, గంగాధర్ నాయుడు, రవీంద్ర గౌడ్, బడెసా గౌడ్, బ్రీటీష్ రాముడు, బాలక్రిష్ణయ్య శెట్టి, నారాయణ, డీలర్ క్రిష్ణ, జంగాల కిట్టు, పెద్దయ్య, కల్లపారి హనుమంతు, డ్రైవర్ క్రిష్ణ, మద్దూరు హనుమంతు, జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మాల మునుస్వామి తదితరులు ఉన్నారు.

# హత్య కేసులో.. ముద్దాయిలు అరెస్టు, రిమాండ్

**- పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య వెల్లడి**

**చిప్పగిరి, జనవరి 18, ప్రభాతవార్త** మండలంలోని బంటనహాల్ గ్రామంలో ఖాజీపురం రామాంజనేయులు హత్య కేసులో ప్రధాన నింధితులు తలారి సురేష్, కృష్ణమూర్తితో పాటు మరో ఐదు మంది ముద్దాయిలను శనివారం అరెస్టు చేసినట్లు పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య విలేకర్లకు తెలిపారు. శనివారం చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో ఆలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట చలపతి, స్థానిక ఎస్ఐ సతీష్ కుమార్‌ల ఆద్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి నింధితులను మీడియా ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకటరామయ్య ఈ నెల 12వ తేదీన బంటనహాల్ గ్రామంలో దారికి రాళ్ల అడ్డు పెట్టారని తలారి సురేష్, కాజీపురం రామాంజనేయులు గొడవకు దిగి తలారి సురేష్‌ను చెప్పులతో కొట్టారని మనస్థాపం చెందిన తలారి సురేష్ 13వ తేదీన రామాంజనేయులు ఇంటిపై తన బంధువులతో కలిసి గునప పారలు, వేటకొడవళ్లతో దాడి చేసి తీవ్రంగా తలకు కొట్టడంతో 16వ తేదీ ఉదయం 11గంటల సమయంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఖాజీపురం రామాంజనేయులు మృతిచెందినట్లు డిఎస్పీ తెలియజేశారు. దీంతో ముద్దాయిలు ఏడు మందిపై హత్య కేసు నమోదు చేసి శనివారం ఉదయం బంటనహాల్ గుమ్మనూరు గేటు వద్ద ముద్దాయిలను ఆలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట చలపతి, చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్, సిబ్బంది అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. ముద్దాయిలను కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ ఖాదర్ భాష, సుబ్రమణ్యం, మహబూబ్ భాషా, కానిస్టేబుల్‌లు గురు, తిప్పన్న, రామోజీ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల.. రూపకర్త ఎన్‌టిఆర్

**- టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి**
**- ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు**



**మంత్రాలయం, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స ంక్షేమ పథకాల రూపకర్త ఎన్‌టిఆర్ అని మంత్రాలయం టిడిపి ఇ ంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. శనివారం నియోజకర్గకేంద్రమైన మంత్రాలయంలో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి వేడుకలు ఘన ంగా జరిగాయి. ముందుగా రాఘవేంద్ర సర్కిల్‌లో టిడిపి జెండాను ఆవిష్కరించి ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించిన కేవలం తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఎన్‌టిఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్దులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. రాఘవేంద్రపురంలో స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయానా చీపురుపట్టి రహదారులు శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, చావడి వెంకటేష్, మంత్రాలయం టౌన్ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, వరద రాజులు, డిసి తిమ్మప్ప, నరసింహులు, మాలపల్లి చంద్ర, ఎస్ఎంసి ఛైర్మెన్ మద్రినాతానియేలు, గుడిసె రాజన్న, సిఐ రామాంజులు, ఎస్ఐలు పరమేష్‌నాయక్, విజయ్‌కుమార్, ఎంపిడిఓ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్

**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు, జనవరి 18, ప్రభాతవార్త** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహించిన ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ర్యాలీ కార్యక్రమంలో ఇంచార్జ్ వీరభద్రగౌడ్ పాల్గొన్నారు. అంతకుముందు తెదేపా కార్యాలయంలో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు తెలుగు జాతి కీర్తిని ఢిల్లీ దాకా తీసుకెళ్లారన్నారు. పార్టీ పెట్టిన 9నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చిన యుగ పురుషుడు ఎన్‌టిఆర్ అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణులకు బ్రెడ్లు, పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ్‌నాథ్ యాదవ్, నాయకులు నరసప్ప, కొమ్ము రామాంజి, నెట్టెప్ప, వన్నూరువలి, జనసేన, బిజెపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు..!

**- తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి దంపతులు**



**ఆలూరు, జనవరి 18, ప్రభాతవార్త** సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు..అని ప్రజాస్వామ్య వ్యవస్థకు అసలైన నిర్వచనం చెప్పిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి, తెదేపా వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారక రామారావు అని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి దంపతులు అన్నారు. శనివారం పట్టణంలోని వైకుంఠం శివప్రసాద్ నివాసంలో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని ప్రతిఒక్కరికి కూడు, గూడు, గుడ్డ కల్పించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తెలుగుదేశం పిలుస్తుంది..కదిలిరా..అంటూ బడుగు, బలహీన వర్గాలకు చట్టసభల్లో రాజకీయ ప్రాధాన్యత కల్పించిన గొప్ప సంస్కర్త ఎన్‌టిఆర్ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కురువ జయరాం, హొళగుంద నాయకులు వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

# బడుగుబలహీనవర్గాలు బాగుపడింది స్వర్గీయ ఎన్టీఆర్ హయంలోనే...

**- వెల్దుర్తిలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు**
**- వెల్దుర్తి, కలుగోట్లలో సిసి రోడ్లను ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు...**



**వెల్దుర్తి, జనవరి18, ప్రభాతవార్త** ఆ ంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగుబలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు బాగుపడింది దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్)ప్రభుత్వ హాయంలోనే అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు అన్నారు. స్థానిక కొత్తబస్టాండ్ సమీపంలోని తెదేపా కార్యాలయంలో శనివారం జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలకు, వెల్దుర్తి, కలుగోట్ల గ్రామాల్లో రూ. 45లక్షల రుపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు హాజరయ్యారు. ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు జిల్లా, మండల తెదేపా నాయకులతో కలిసి ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి, కొబ్బరి కాయ కొట్టి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెదేపాలో అందరూ కలిసి మెలిసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. త్వరలోనే హంద్రీనీవా కాలువ నుంచి చెరువులను నింపే చర్యలు తీసుకొని రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. గతంలో తమ ప్రభుత్వంలోనే పనులు ప్రారంభించామని గుర్తుచేశారు. రైతుల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం వెల్దుర్తి, కలుగోట్ల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ వర ్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన రక్తదానశిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, మహిళలు సైతం రక్తదానంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలకు ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ వారి ధృవీకరణపత్రాన్ని, జ్యూస్, పండ్లను ఎమ్మెల్యే శ్యాంబాబు చేతుల మీదుగా అందించారు. అదేవిధంగా వడ్డగేరి సుంకులమ్మ ఆలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు స్వర్గీయ ఎన్టీఆర్ పేదప్రజల కోసం రూ.2 కిలోబియ్యం ఇచ్చి పేదల గుండెల్లో కొలువయ్యాడన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్లు అని రామరాజ్యం లాంటి పరిపాలనను మనకు అందించాడన్నారు. రూ.260 కోట్ల రుపాయలతో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును అప్పటి డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి హాయంలో తెదేపా ప్రభుత్వంలో 70 శాతం పనులు పూర్తిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంపిడిఓ సుహాసినమ్మ, జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, మాజీ ఎంపిపి, తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, యల్.నగరం విజయమోహన్‌రెడ్డి, పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త తిరివీధి సాయిప్రసాద్, తెదేపానాయకులు లక్ష్మీరెడ్డి, రామాంజనేయులు, గుంటుపల్లి తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రంగా ఉంచుకోవడమే లక్ష్యం

**: మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎంప రషీద్**
**: స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం**






**ఆత్మకూరు, జనవరి18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టానాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంను శనివారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎంప రషీద , మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబుల ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా చీపురులతో పురవీధి రోడ్లను శుభ్ర పరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు రషీద్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దే విదంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలకు అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కల్పించి పారిశుద్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజలకు డ్రైనేజి కాల్వలు, చెత్త, పురవీదులను స్వచ్ఛ ఆంధ్ర పట్టణంగా తయారు చేయడమే తమ లక్ష్యమని కొనియడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, వార్డు కౌన్సిలర్లు మిట్టకందాల మహ్బోతుల్లా, హరి, షఫివుల్లా, రంగస్వామి, నబి, మున్సిపల్ మెప్మా పొదుపు సంఘాల మహిళలు సరోజ, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డకు మెడికల్ సైన్సెస్‌లో 29వ ర్యాంక్



**నంద్యాల, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల మండల పరిధిలోని చాబోలు గ్రామానికి చెందిన రైతు కడియం జనార్ధన్, మాణిక్యమ్మల మూడో సంతానం విజ్ఞాన్ తరుణ్ న్యూరో డి.ఎం.ఫిజిషియన్ కోర్సులో ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ న్యూఢిల్లీ నందు ఆల్ ఇండియా స్థాయిలో 29వ ర్యాంక్ సాధించాడు. గ్రామస్థాయి నుండి వెళ్ళి జాతీయ స్థాయిలో గ్రామానికి మంచి పేరు తీసుకొని రావడం పట్ల గ్రామ ప్రజలు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు మేకల లింగస్వామి అభినంధించారు. తరుణ్ విద్యాభ్యాసం 1నుండి10 వరకు శ్రీనవచైతన్యస్కూల్, ఇంటర్ చైతన్య విజయబాద, కర్నూలు మెడికల్ కాలేజిలో ఎం.బి.బి.ఎస్. యం.డి. జనరల్ మెడిసన్‌లో విద్యనభ్యసించాడు. ప్రస్తుతం ఇండియా ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నందు న్యూరాలజి కోర్స్‌లో 29వ ర్యాంక్ సాధించడంతో అభినందనలు వెల్లువెత్తాయి.

## గోనబావి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్



**ఆదోని, జనవరి 18, ప్రభాతవార్త** మండల పరిధిలోని గోనబావి గ్రామ సచివాలయాన్ని సబ్ కలెక్టర్(ఇంచార్జ్) అజయ్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అలాగే సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫోన్ కాల్ చేయండి అరగంటలో మీ ముందు ఉంటా -ఏయస్‌పి జావలి

**నంద్యాల, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి :** నేరాలు అదుపుకు మీరంతా సహకరించాలని సమస్య ఉందని ఒక్క ఫోన్ కాల చేస్తే అరగంటలో మీ ముందు ఉంటామని ఏయస్‌పి జావలి(ఐపియస్) ప్రజలకు భరోసా ఇచ్చారు. నంద్యాలకు ఏయస్‌పిగా జావలికి ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వడముతో అమె శనివారము బాద్యతలు స్వీకరించారు. ఈసందర్భముగా అమెను విలేకరులు కలువడము జరిగింది. ఈసందర్భముగా ఏయస్‌పి జావలి మాట్లాడుతూ క్రైమ్ కంట్రోల్ చేయడము నావంతు కర్తవ్యన్ని నిర్వహిస్తానని చెప్పారు. మొదటి సారిగా నంద్యాలకు జిల్లాకు రావడము చాలా సంతోషమన్నారు. తాను 2022 బ్యాచ్‌కు చెందిన ఐపియస్ చెందిన దానిని అన్నారు. నాకు ఇది పస్టు సబ్‌డివిజన్ పోస్టింగు అన్నారు. ఏయస్‌పిగా నా పరిదిలో నేను లా అండ్ ఆర్డర్‌ను మెయింటైన్ చేయడము అలాగే క్రైమ్ కంట్రోల్‌కి నేను కృషి చేస్తానన్నారు. అలాగే ఒక ఉమన్ ఆపీసరుగా మహిళలు అపదలో ఉన్నమని ఎవరైన పోన్ కాల్ చేస్తే అరగంటలో అక్కడ ఉంటామన్నారు. మహిళల సేప్టి అనేది కూడా నాకొక కీ ప్రియార్టిటా ఉంటాదన్నారు. అలాగే ప్రజలు ఎప్పుడైనా సరే వారికి ఏ సమపస్య వచ్చినా వాళ్ల అప్రోచ్ అవ్వచ్చు మా నుంచి క్విక్‌గా ప్రామ్ట్ గా రెస్పాన్స్ ఉండేలాగా చూసకునే బాద్యత నాదన్నారు. మీడియా వారు గానీ ప్రజలు గానీ మీకెటువంటి సమాచారము క్రైమ్ గురించి తెలిసినా మాకు సమాచారము అందించాలని కోరారు. ముఖ్యంగా మీడియా వారికి రిక్వెస్టు ఏంటింటే మీకు ప్రజలను అవేర్నెస్ చేయడములో మీది ముఖ్యమైన రోల్ కాబట్టి అరకంగా కూడా మీరు మాకు హెల్ప్ చేస్తారని ఏయస్‌పి జావలి కోరారు.




## ధ్యానంతోనే ప్రశాంతత

**- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**



**ఆలూరు, జనవరి 18, ప్రభాతవార్త** ధ్యానంతోనే ప్రశాంతతను పొందుతామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. శనివారం పట్టణంలో ఉన్న ఓం శాంతి ఆశ్రమాన్ని ఎమ్మెల్యే విరుపాక్షి సందర్శించి వారి ఆశీర్వాదాన్ని పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ప్రజలు నిత్యం ఏదో ఒక పనిమీద రోజంతా టెన్షన్ గాను మరియు చిరాకుగాను వివిధ రకాలైన ఒత్తిడికి గురవుతుంటారన్నారు. ఇది ప్రతిఒక్కరి జీవితంలో జరిగే సమస్య కావున ప్రతిఒక్కరు తమ జీవితంతో రోజు ఉదయం కానీ సాయంత్రం కానీ 30ని॥లు ధ్యానం చేస్తూ ప్రశాంతతను పొందాలని ఒత్తిడిని తగ్గించుకుని ఆయురారోగ్యాలు కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓం శాంతి నిర్వాహకులు ఆలూరు వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, కోకన్వీనర్ అరికెర వీరేష్, ఎంపిటిసి జీరాగౌడ్, మాజీ ఎంపిటిసి హత్తిబెళ నాగేంద్ర, మాజీ సర్పంచ్ మరకట్టు యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆటోతోపాటు నాటు సారా సీజ్

**: ప్రొబిషన్ ఎక్సైంజ్ శాఖ దాడులు**

**కర్నూల్ హస్పిటల్ 18 ప్రభాతవార్త:** ఈరోజు అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కర్నూలు వారి ఆదేశముల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కర్నూలు పరిధిలో రెండు వేరువేరు చోట్ల నాటు సారా పై దాడులు నిర్వహించడం జరిగినది మొదటగా ఓర్వకల్లు మండలం గుమితం తండా గ్రామంలో నాటు సారా పై దాడులు నిర్వహించాము అక్కడ సుమారు 2500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగినది తదుపరి ఎరకత్వ తాండ సమీపంలో ఒక బట్టి వద్ద ఆటో తో పాటు నాటు సారాను సీజ్ చేయడం జరిగినది సదరు ఆటోలో 225 కేజీల బెల్లము మరియు 45 లీటర్ల నాటు సారాయిని పట్టుకోవడం జరిగినది వీరిలో షేక్ అహ్మద్ కవాడి స్ట్రీట్ కర్నూలు మరియు శివనాయక్ కొల్లంపల్లి తండా, రాజశేఖర్, కర్నూలు టౌను బెల్లం వ్యాపారి వీరిని అరెస్టు చేయడం జరిగినది శివనాయక్ ను అరెస్ట్ చేయవలసి ఉంది. ఈ దాడుల్లో ప్రొవిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ ఎస్సై నవీన్ మరియు సిబ్బంది, ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై మధుసూదన్ మరియు సిబ్బంది ఈ ఎస్ టి ఎఫ్ ఎస్సై ఇంద్ర కిరణ్ తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న హొళగుందలో సమూహిక వివాహాలు

**- పోస్టర్లను ఆవిష్కరించిన టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

**ఆలూరు, జనవరి 18, ప్రభాతవార్త** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మండల కేంద్రమైన హొళగుందలో కులమతాలకు అతీతంగా సమూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు నాయకులు కన్నారావు, పంచగుండిక వెంకటేష్‌లు తెలిపారు. శనివారం పట్టణంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ చేతుల మీదుగా సామూహిక వివాహాల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సామూహిక వివాహాలు ఒక మంచి కార్యక్రమమని, ప్రస్తుత వివాహాలు పేద, మద్య తరగతి ప్రజలకు భారంగా మారాయని పెళ్లి చేయాలంటే అప్పు తప్పనిసరి అన్నట్లుగా పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక మంచి ఆలోచన విధానంతో పేద, మద్య తరగతి ప్రజలకు అండగా నిలిచేలా సామూహిక వివాహాల కార్యక్రమం నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. కన్నారావు, పంచగుండిక వెంకటేష్‌లు మాట్లాడుతూ పెద్దల దాతృత్వంతో నాయకులు వితరణనంది పుచ్చుకుని స్నేహితుల సహకారంతో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కార్యక్రమం నిర్వాహణకు ప్రతి ఒక్కరి తోడ్పాటు సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ సామూహిక కార్యక్రమంలో పెళ్లి చేసుకున్న వారు తమపైన ఆర్థిక భారం, అప్పులు లేకుండా జీవించేందుకు అవకాశం ఉందన్నారు. కావున ఈ మంచి కార్యక్రమానికి ప్రతిఒక్కరు తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్, మాలమహానాడు జిల్లా నాయకులు హెబ్బటం వన్నూరప్ప, ఆలూరు తాలుక అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు నరసప్ప, కోగిలతోట మాజీ సర్పంచ్ గోవర్ధన్, వాల్మీకి యువ నాయకుడు గొర్రెల శ్రీనివాసులు, తేజ న్యూస్ రిపోర్టర్ అరుణ్‌కుమార్, దళిత నాయకులు సినిమా మంగన్న, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వేరువేరుగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు..!

**- తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహానీయుడు ఎన్‌టిఆర్**

**పెద్దకడుబూరు, జనవరి 18, ప్రభాతవార్త** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రమైన పెద్దకడుబూరులో తెలుగు తమ్ముళ్లు వేరువేరుగా జరుపుకున్నారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, ప్రతాప్‌రెడ్డి, మీసేవ అంజినేయులు, వీరేష్‌గౌడ్, ఎంజి నరసన్న, అంజిల ఆద్వర ్యంలో బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి వేడుకలు జరుపుకున్నారు. అలాగే కీ.శే బాపురం హనుమంతరెడ్డి స్వగృహంలో తిక్కారెడ్డి వర్గీయులు నాగభూషణ్‌రెడ్డి, దశరథరాముడు, సిద్దప్ప, ఇంద్రసేనరెడ్డి, నీలకంఠరెడ్డిల ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల ప్రఖ్యాతిని దేశ నలుమూలల చాటిన మహానీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలు ఎప్పటికీ మరువ లేమని ముఖ్యమంత్రిగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



